నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
03 బుధవారం, జులై 2024 పేజీలు: 08

# పాఠశాలలు, హాస్టళ్లలో పరిశుభ్రతను పాటించాలి

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్ళలో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని. విద్యా, సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని గ్రీవిన్స్ సెల్ హాలులో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ గణేష్ కుమార్ తో కలిసి.. ఎంఈవోలు, సంక్షేమ శాఖలు, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాజాగా ఖాజీపేట బాలికల పాఠశాలలో నీటికలుషితం, విద్యార్థుల అస్వస్థతపై.. తీవ్ర స్థాయిలో ఆయన స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆరోగ్యకర, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని, అందుకోసం మండల విద్యాశాఖాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తాజాగా ఖాజీపేట మనడలంలో బాలికల పాఠశాలలో నీటి కలుషితం, విద్యార్థులు అస్వస్థతకు గురికావడం పట్ల.. ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా... అన్ని సంక్షేమ శాఖల 6లో

# పక్కృతివనం, గోశాలను తనిఖీ చేసిన కమిషనర్ ప్రవీణ్ చంద్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్‌చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా గోశాల,17 వ డివిజన్ కడప ప్రకృతి వనంలను శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు.గోశాల నందు కమిషనర్ ఆవుల ఆరోగ్య పరిస్థితిలను గురించి అడిగి తెలుసుకున్నారు. గోశాలకు సంబంధించినటువంటి రికార్డులను పరిశీలించి అక్కడ పనిచేస్తున్నటు వంటి వర్కర్స్ కి సబ్బులు, కోకోనట్ ఆయిల్ ఏర్పాటు చేయాల్సిందిగా శానిటేషన్ విబాగా అధికారులను ఆదేశించారు.ఆవు పేడ కులియ పెట్టి దాని నుండి వానపాములను ఉత్పత్తి చేయుటకు తగు చర్యలను తీసుకోవాలని అధికారులను సూచించారు గోశాల వనం వద్ద సూపర్ నేపియర్ గ్రాస్ ఏర్పాటు పనులను పరిశీలించి కాళీ ప్రదేశాలలో కూడా సూపర్ నేపియర్ గ్రాస్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు గోశాల వనం వద్ద పాండు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కమిషనర్ 17వ డివిజన్ కొత్త కాలనీ నందు శానిటేషన్ వారి పనులను పరి శీలించారు.కొత్త కాలనీ నందు రోడ్డుకి ఇరువైపులా చెట్లను నాటించాలని అదేవిధంగా ఇంటర్నల్ డ్రైన్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని శానిటేషన్ విభాగం వారికి చెప్పారు. వర్కర్స్ అందరికీ నూతనంగా ఇచ్చినటువంటి యూనిఫార్మ్ ధరించాలని అన్నారు అంగడి వీధి ప్రాంతంలో శానిటేషన్ వారి విధులను పరిశీలిస్తూ జడ్పీ ఉర్దూ స్కూల్ ముందు ఉన్న డ్రెయిన్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచనలు ఇచ్చారు. డివిజన్ నుందు ప్రజల ఆరోగ్య దృశ్య దోమలను అరికట్టే విధముగా డ్రైన్స్ నందు స్ప్రింగ్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొ న్నారు అన్ని డివిజన్స్ నందు డ్రైన్స్ నందు ఫాగింగ్ తో పాటుగా అబ్బేట్ స్ప్రే యింగ్ చేయించే విధంగా చర్యలను చేపట్టాలని ఆదేశించారుకడప ప్రకృతి వనం నందు సందర్శించిన గౌరవ కమిషనర్ ప్రవీణ్ చంద్ అక్కడ ఉన్న రిజిస్టర్ లను పరిశీలించారు, రిజిస్టర్ నందు మొక్కల నాటిన వారి పేర్ల వివరాలను ఉం చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా హార్టికల్చర్ వారిని సూచించారు. కడప ప్రకృ తి వనం నందు ఏర్పాటు చేసినటువంటిమామిడి,దానిమ్మ,నిమ్మ, పనస చెట్లను పరిశీలించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసినటువంటి చెట్లను సంరక్షించే విధ ముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నర్సరీ అభివృద్ధి కొరకు జరుగుతున్న టువంటి పనులలో భాగంగా పాండ్ ఏర్పాటు పనులను త్వరగా ప్రారంభించాల ని ఇంజ నీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. నర్సరీకి మాకు మెటీరి యల్ ఏర్పాటు కొరకు ఫైల్ సబ్మిట్ చేయవలసిందిగా అధికారులకు చెప్పారు.

# పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు

## ఆరుగురు విద్యార్థులకు గాయాలు

## గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలింపు

## కప్పిపుచ్చేందుకు యత్నించిన యాజమాన్యం



కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి ఆరుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డ ఘటన కడపలో చోటుచేసుకుంది. పట్టణంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి సాయిబాబా హైస్కూల్ అనే పేరుతో ఓ ప్రైవేటు పాఠశాలను నడుపు తున్నారు. అయితే ఆ పాఠశాల పాతది కావడంతో శిథిలావస్థకు చేరింది. అయినప్పటికి అందులోనే విద్యార్థులకు విద్యాభోధన చేస్తున్నారు. ఎప్పటిలాగే తరగతులను యథావిధిగా నడుపుతుండగా ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడి పిల్లల మీద పడ్డాయి. దీంతో ఆరుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన స్థానికంగా ఉన్న తిరుమల ప్రైవేటు ఆసుపత్రికి తరిలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకోగానే పాఠశాల యాజమాన్యం విద్యార్థులను దొడ్డిదారిన వేరే ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే వారు నోరు మెదపటం లేదు. ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు కూడా సమాచారం అందించకపోవడం విశేషం. ప్రమాదాన్ని గుట్టుగా ఉంచేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తుందని విమర్శలు వస్తున్నాయి. బాధిత విద్యార్థులంతా సాయిబాబా పాఠశాలలోని హాస్టల్లో ఉంటున్నారు.

# వంట ఏజెన్సీ పై ఎమ్మెల్యే ఆగ్రహం

## మీ ఇంట్లో పిల్లలకు ఇలానే భోజనం పెడతారా

## విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలి

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



కమలాపురం, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం ఇలానే తయారు చేస్తారా మీ పిల్లలకైతే ఇలాంటి భోజనం వడ్డిస్తార అని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, మంగళవారం కమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన వంట ఏజెన్సీ తయారుచేసిన భోజనాన్ని భోజనాన్ని తిని పరిశీలించి భోజనంలో నాణ్యత లేదని అలాగే పిల్లలకి ఇచ్చే గుడ్లను కూడా పరిశీలించి అవి కూడా బాగా లేవంటూ అసహనం వ్యక్తం చేశారు, విద్యార్థులకు ఇచ్చే భోజనంలో నాణ్యత లేకపోతే రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు, ఇక్కడే కాదు నియోజకవర్గంలో అన్ని స్కూళ్లలో తనిఖీ చేస్తానని పాఠశాల విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత పాటించాలని లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలు వీరే



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఎస్ఎల్సి పాఠశాల నందు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా భాను సినీ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో పాటల పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు సి తిరుపాలు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి డాక్టర్ కనుపర్తి వాసుదేవ, ద్వితీయ బహుమతి మొరుసు నారాయణ, తృతీయ బహుమతి అంకిపల్లి మురళి లు ఎంపికైనట్లు తిరుపాల్ తెలిపారు. ప్రతి ఏటా ఈ పాటల పోటీలను నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఇందులో మొదటి ద్వితీయ తృతీయ బహుమతులను కూడా ఇస్తామని కూడా తెలిపారు. ఆసక్తి కలిగిన ప్రతి ఒక కళాకారుడు పాల్గొన వచ్చునని తిరుపాల్ తెలియజేశారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డిఈఓ రాజ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండల విద్యాశాఖధికారి గంగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమి కొన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులకు మండల విద్యాశాఖధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి డిప్యూటీ డిఈఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఏ పాఠశాలలో అర్ఓలు, త్రాగునీటి కుళాయిలు ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకుని తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. నెలలో రెండుసార్లు త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని సూచిం చారు. విద్యార్థులు భోజనం సమయంలో చేతులను శుభ్రంగా కడుకు నేలా చూడాలని వంట వారు వంటశాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్ష కాలం కనుక పాఠశాలల వద్ద వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రధానోపాధ్యాయులు పద్మనాభంకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు గంగిరెడ్డి, సునీత, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను పునరుద్ధరించాలి

### జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మధుస్వామి

ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్టలో డ్రైనేజీ సమస్య పునర్ధరించి స్థానిక పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకునే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు మంగళవారం ఒంటిమిట్ట మండల జనసేన పార్టీ సీనియర్ నాయకుడు ఏలేశ్వరం మధుస్వామి ప్రకటన ద్వారా పత్రికల ద్వారా తమ అభ్యర్థనను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రెండవ అయోధ్యగా ఆంధ్ర భద్రాచలంగా నామాంకితమైన ఏకశిలానగరం ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామస్వామి త్రేతాయుగంలో కొలువై ఉన్నాడని ఈ నేపథ్యంలో శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం పలు రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా నిత్యము ఆలయాన్ని దర్శిస్తున్న నేపథ్యంలో డ్రైనేజీ లేకపోవడం వల్ల రహదారుల్లో భక్తులకు అపరిశుభ్రత ఎక్కువగా కనిపిస్తోందని ఈ సన్నివేశంతో భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక భావనలు అడుగంటిపోయే పరిస్థితులు కనిపిస్తున్నా యని ప్రకటన ద్వారా పత్రికా సమావేశంలో తెలియజేశాడు. అంతేకాకుండా ఒంటిమిట్టలో హిందూ స్మశాన వాటిక లేదని కావున హిందూ స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించి నిర్మించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రిని అభ్యర్థించడం జరిగింది. ఏది ఏమైన ప్పటికీ ఉప ముఖ్యమంత్రి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక భావనలు కలిగి ఉండే విధంగా భక్తుల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి చొరవ తీసుకొని సంబంధిత పంచాయతీ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసి అనతి కాలంలో ఒంటిమిట్టలో డ్రైనేజీ సమస్యను తీర్చాలని, హిందూ స్మశాన వాటికను నిర్మింపజేయాలని ఆయన కోరారు.

## రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



పులివెందుల మేజర్ న్యూస్ రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణలు చెప్పాలి అని బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు కోడుమూర్తీ శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1975వ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా ఎమర్జెన్సీని విధించి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసిన నాయకులు, అదే విధంగా వేలాది మంది సిక్కులను ఊచకోత కోసిన వారు పార్లమెంట్‌లో నీతులు పలకడం హాస్యాస్పదంగా వుందన్నారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ హిందువులు అందరూ అసత్యమాడుతూ హింసకు పాల్పడుతున్నారని అంటూ దేశంలోని హిందువుల మనోభావాలను దెబ్బ తీశారన్నారు. హిందూ మనో భావాలను దెబ్బతీస్తే వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. కాబట్టి రాహుల్ గాంధీ వెంటనే భారతదేశానికి, హైందవ ధర్మాన్ని ఆచరిస్తున్న కోట్లాది మంది హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## దీనబంధువు ఆశ్రమానికి రూ. 2వేలు విరాళం



లింగాల మేజర్ న్యూస్ లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీనబంధువు మానసిక వికలాంగుల ఆశ్రమానికి అనంతపురం రేవతి సీడ్స్ దుకాణ యజమాని భాస్కర రెడ్డి 60వ పుట్టిన రోజు సందర్భంగా దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం ట్రస్టుకు 2000 రూపాయలు పంపించారు. పొందించిన డబ్బులు కొండారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి ఫస్ట్ చైర్మన్ జనార్ధనరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పెళ్లి రోజులు, పుట్టిన రోజులు ఎవరైనా జరుపుకునేటప్పుడు ఈ ట్రస్టులో జరుపుకుంటే పదిమందికి మేలు చేసిన వారు అవుతారన్నారు. అనంతరం దాత భాస్కర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన మనోహర్ రెడ్డి



పుల్లంపేట,మేజర్ న్యూస్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నీ పుల్లంపేట బిజెపి యువ మోర్చ అధ్యక్షులు కమలాపురం మనో హర్‌రెడ్డి మంగళవారం వారి స్వగృహం లో కలిసి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భం గా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి యువ మోర్చా అధ్యక్షులుగా మాజీ ముఖ్యమంత్రి బిజెపి నాయకులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి దృష్టికి పుల్లంపేటకు సంబంధించిన సమస్యలు, బిజెపి బలోపేతంపై, యువతలో బిజెపిపై ఆసక్తి కలిగించే అంశాలను తీసుకెళ్లడం జరిగిందని, అతి త్వరలో పుల్లంపేటలో పర్యటించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, బిజెపి బలోపేతానికి తగిన సూచనలు సలహాలు అందించాలని, భవిష్యత్తులో బీజేపీ బలోపేతానికి యువతకు దిశా నిర్దేశం చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో సమస్యల పరిష్కారానికి, బిజెపి బలోపేతానికి పుల్లంపేట ప్రాంతంలో పర్యటిస్తామని తెలియజేశారు.

## ఆటో కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మూడు రోడ్లు కూడలిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ ను మంగళ వారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆటో కార్మికులు టిడిపి నాయకులు కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ లైసెన్స్, ఆటోకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, తమ సొంత నిధులతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని వారికి భరోసా ఇచ్చారు. ప్రతి ఆటో కార్మికుడికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ప్రభుత్వంలో ప్రతి కార్మికుడికి అన్ని విధాల భరోసా కల్పిస్తుం దన్నారు. ఆటో డ్రైవర్లు బాధ్యతగా వాహనం నడిపి ప్రయాణీకులను గమ్యస్థలా లకు చేర్చాలన్నారు. టీడీపీ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ఆటో కార్మికులకు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి తెలియ జేశారు. ఆటో యూనియన్ సభ్యులు అందరూ ఒకే రేట్లు నిర్ణయించుకొని ఆటోలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలగిరి సిద్ధా, మంత్రి గిరిధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తోట గిరిధర్, మయిన్ భాష, చెన్న కృష్ణ, కేశవ, రవి,కేవీ రమణ, ఆటో యూనియన్ నాయకులు కట్టుబడి ఖాదర్ బాషా, మహమ్మద్ రఫీ, మహబూబ్ బాషా, ఖాదర్, రమణ, వెంకటేశు పాల్గొన్నారు.

## అతిసార నియంత్రణ మాసోత్సవాలను విజయవంతం చేయండి

### డిఎంహెచ్ఓ కొండయ్య



పుల్లంపేట మేజర్ న్యూస్ : ప్రతి గ్రామ సచివాలయాలలోను అంగన్వాడి ఆరోగ్య కేంద్రాల్లోనూ అతిసార నియంత్రణ మాసొత్సవాలను జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన వైద్యాధికారి కొండయ్య అన్నారు ఆయన మంగళ వారం పుల్లంపేట వైద్యాధికారి సానేశేఖర్, మనోజ్ కుమార్‌తో కలిసి పుల్లంపేట మండలంలోని అనంత సముద్రం గ్రామపంచాయతీలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను దర్శించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అతిసార నియంత్రణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ జింకు కార్నర్స్ ఏర్పాటు చేయాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసర ప్రాంతాల పరిశుభ్రత పాటించాలని సురక్షితమైన నీటిని తాగాలని తెలిపారు. అనంతరం ఆయన పుల్లంపేట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలు, ఓపి సేవలు, పరీక్షలు, ఆసుపత్రిలో కాన్పులు మొదలైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన రికార్డులను రిపోర్టులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిహెచ్వో రాజా, పిహెచ్ఎన్ హారోహ రమ్మ, సూపర్వైజర్లు కుమారి, మహేష్ మహిళ ఆరోగ్య కార్యకర్తలు, ఎమ్మెల్ హెచ్‌పిలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగ పిల్లలకు నిర్ధారణ పరీక్షలు



రాజంపేట,మేజర్ న్యూస్ నేడు మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ పిల్లల కు ఉచిత పరికరాల పంపిణీ కొరకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్ధన్ తెలిపారు. మంగళవారం మన్నూరు హైస్కూల్‌లోని భవిత కేంద్రాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట, నందలూరు, పుల్లం పేట, ఓబులవారి పల్లె, రైల్వేకోడూరు, పెనగలూరు, చిట్వేలి మండలాలలోని దివ్యాంగ పిల్లలకు అవసర మైన ఉపకరణాలు వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్, వీల్ చైర్, రోలేటర్స్, సంక కర్రలు, సిపి చైర్ పంపిణీ కొరకు నిర్ధా రణ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యే దివ్యాంగ పిల్లలు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఆయన కోరారు. వివరాల కోసం మండల సమ్మిళిత విద్య రిసోర్స్ పర్సన్స్ మాధవి, నాగమణి ఫోన్ నెంబర్ 8897678859,9948757123 లను సంప్రదిం చాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఫిజియోథెరపిస్ట్ రమేష్ కుమార్, ఐఈఆర్‌పిలు వెంకయ్య, రంగస్వామి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి



వేంపల్లె మేజర్ న్యూస్: హిందువులపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ పిలుపు మేరకు మంగళ వారం వేంపల్లెలో బిజెపి నాయకులు అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. అనంతరం గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ 1975లో దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి, రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి, అనేక మందిని జైలుపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఆ పార్టీకి చెందిన అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటులో హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం శోచనీయ మన్నారు. వెంటనే హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణలు చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మొక్కలు నాటాలని, వాటిని కాపాడాలన్నారు. నాటిన మొక్కలు వృక్షాలై ప్రకృతికి దానోహపడుతాయని, భావితరాలకు బాసటగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, చరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో దోమల నివారణకు పిచికారీ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల అర్బన్ పరిధిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో దోమల నివారణ కొరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ – యూనిట్ అధికారి సిద్ధయ్య. మట్లాడుతూ హాస్టల్ సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్త చర్యలుగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు ఆల్ఫాసైపర్ మిత్రిన్ పిచికారీ చేయడమైనది. ఈ ఆల్ఫాసైపర్ మిత్రిన్ 10 నుండి 12 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది. స్ప్రేయింగ్ చేసిన ప్రదేశంలో దోమ వాలితే నిముషాల్లో చనిపోతుంది అని సిద్ధయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో వసతి గృహ సంక్షేమ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని కలిసిన గండి దేవస్థాన సిబ్బంది



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం వేంపల్లి ఆర్‌అండ్‌బి అతిథి గృహం లో ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని గండి దేవస్థానం ఈఓఏ సి.వెంకట సుబ్బయ్య ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రం 5.8.2024 నుండి 3.9.2024 వరకు శ్రావణమాసం మహెూత్సవం జరుపబడును దీని ఏర్పాట్ల గురించి ఆరా తీసిన ఎమ్మెల్సీ ఈవో టీటీడీ వారు ప్రతి సంవత్సరం వేసే షెడ్డు అక్కడ నుంచి స్వీపర్లు మొదలగును ఏర్పాటుపై తెలపడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కిడ్నీ బాధితునికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని ఎగువ తములపల్లి గ్రామపంచాయతీ సింగరాయపల్లె గ్రామానికి చెందిన ఓసూరి ఆనందరావు గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడు తున్నారు. రిమ్స్‌లో చికిత్స పొందు తున్న వ్యక్తికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 7000 రూపాయలు ఎగువ తంబళ్లపల్లె సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వరరెడ్డి, సింగరాయపల్లె టిడిపి నాయకులు కిరణ్ తమ సొంత ఖర్చులతో పోయి రిమ్స్‌లో చికిత్స పొందు తున్న ఓసూరి ఆనందరావుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ 7000 రూపాయలు అందజేయడం జరిగింది. పింఛన్ తీసుకున్న వ్యక్తి ఆనందరావు ఎంతో సంతోషంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు వెల్ఫేర్ అసిస్టెంట్ సిద్దేశ్వర రెడ్డికి తెలుగుదేశం నాయకుడు కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన చేసిన మేలు మరువలేనిదని బాధితుడు ఆనందరావు తెలిపారు.

# యర్రగుంట్ల ప్రెస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల ప్రెస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడిగా మల్లు నాగార్జున రెడ్డి (ప్రజాశక్తి), ఉపాధ్యక్షులు నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా సదాశివారెడ్డి (10టీవీ), గౌరవ సలహాదారునిగా సుబ్బారెడ్డి (సివిఆర్), ప్రధాన కార్యదర్శిగా రాంప్రసాద్ (మహాన్యూస్), కార్యదర్శిగా జయంత్ (హెచ్‌ఎంటీవీ), నరసింహారెడ్డి(విశాలాంధ్ర), కమిటీ సభ్యులుగా శ్రీనివా సులు(సూర్య), మహేష్ రెడ్డి (సివిఆర్), శివ కృష్ణ(ఆంధ్ర డైరీ), కరిముల్లా (స్టూడియోఎన్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు, అధ్యక్షుని, గౌరవ అధ్యక్షులను శాలువా పూలమాలతో సత్కరించారు. నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో అందరికీ అందుబాటులో ఉంటామన్నారు.

# ఎస్సీ బాలికల హాస్టల్‌ను తనిఖీ



పులివెందుల మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టాఫ్ డయేరియా ప్రోగ్రాములో భాగంగా పులివెందుల పట్టణంలో ఉన్న స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేయడం జరిగినది. అందులో విద్యార్థులు వాడే టాయిలెట్స్ తనిఖీ చేయడం జరిగినది విద్యార్థులు చేయి భోజనమును కూడా తనిఖీ చేయడం జరిగినది వారు తాగేనీరును కూడా పరిశుభ్రంగా ఉన్నవి లేనిది కూడా తనిఖీ చేయడం జరిగినది ఐసిడిఎస్ స్కూల్లో కూడా తనిఖీ చేసి మూడు నెలల గర్భవతి నుండి రెండు సంవత్సరాల తొమ్మిది నెలల పిల్లల వరకు ఇచ్చు పోషకాహారాలను అనగా కోడిగుడ్లు బాలామృతం పాలు మొదలగు వాటిని తనిఖీ చేసి ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీకి చేరే విధంగా చర్యలు తీసుకోమని ఐసిడిఎస్ అధికారులకు కోరడమైనది. ప్రతి స్కూలు విద్యార్థులకు రాబోయే వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున పిల్లలందరూ జాగ్రత్తగా ఉండి భోజనానికి ముందు భోజనం తర్వాత చేతు లను పరిశుభ్రం చేసుకొని భుజించవలెనని టాయిలెట్స్‌కు పోయిన తర్వాత చేతులను సబ్బుతో కడుగుకొనవలెనని వారికి అవగాహన కల్పించడం అయినది పట్టణంలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ స్కూల్లో యందు సచివాలయ సిబ్బంది అనగా కమ్యూనిటీ సెక్రటరీ ప్లానింగ్ సెక్రటరీ శానిటేషన్ సెక్రటరీలు టీంలుగా వెళ్లి ప్రతి ఒక్క స్కూల్ నందు తనిఖీ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల కు తెలియజేసి జాగ్రత్తగా ఉండవలెనని వారికి తెలియజేయవలెనని కమిషనర్ ఆదేశములు జారీ చేయడమైనది ఇందులో మున్సిపల్ కమిషనర్ జి. రమణా రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ టి.మురళీధర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో అధికార భాష ఉర్దూపై నిర్లక్ష్యం ఎందుకో?



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రెండు నెలలు కావస్తున్న నేటికీ 7, 8, 9, 10 ఉర్దూ పాఠ్యపుస్తకాలు అందించలేని పరిస్థితిలో టిడిపి ప్రభుత్వం ఉందని ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు వెంటనే సరఫరా చేయాలని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్‌మగ్బూల్ భాషా డిమాండ్ చేశారు మంగళ వారం స్థానిక ఆవాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆంధ్ర రాష్ట్రంలో రెండో అధికార భాష ఉర్దూ అమల్లో ఉన్నా ఉర్దూ పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్న నేటి వరకు అందించకపోవడం బాధాకరమన్నారు. నూతనంగా ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం రెండో అధికారం భాష ఉర్దూను అవమా నించారని మండి పడ్డారు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు గత ప్రభుత్వం విద్యారంగంలో చేసిన తప్పులే ఈ ప్రభుత్వం కూడా చేస్తోందని ధ్వజమెత్తారు విద్యార్థులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారాలోకేష్ రాష్ట్రంలో ఉర్దూ పాఠ శాలలు పునః ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న విషయం తెలియక పోవడం శోచనీయమన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు (6వ తరగతి మినహా) 6, 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు అందలేదని చెప్పారు వెంటనే ఉర్దూ పాఠ్యపు స్తకాలను పంపిణీ చేయకపోతే విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు

# పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

డాక్టర్ హనీఫ్ బాబా




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని సోములవారి పల్లె ప్రభుత్వ పాఠశాల వికాస్ పాఠశాలలను వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా తన సిబ్బంది తో విజిట్ చేసి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య వివరాలు తెలుసుకుని సమావేశం ఏర్పాటు చేసి స్టాఫ్ డైయేరియా డెంగీ వ్యతిరేక మాసోత్సవం పైన అవగాహన కల్పించారు. సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి దోమ పుట్టకుండా కుట్టకుండా చూడాలి అని కోరారు. నరసింహ హ్యాండ్ వాష్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి ఏ వర ప్రసాద్ హెడ్ మాస్టర్స్ మల్లికార్జున రెడ్డి జయపాల్ సీహెచ్‌ఓ నరసింహ ఆశా కార్యకర్త లు మేరీ పోలమ్మ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం చంద్రబాబు

## – మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీదేవి



మదనపల్లె, మేజర్ న్యూస్ : నిరుపేదల కష్టాలు తెలిసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అని టిడిపి మాజీ కౌన్సిలర్ సాకే లక్ష్మీ దేవి అన్నారు. 15వ వార్డులో రామాంజులు, పూలకుంట్ల హరిబాబుతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాకే లక్ష్మీదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్ రూ.4 వేలు,దివ్యాంగులు పెన్షన్ రూ.6వేలు పెంచారన్నారు.పెంచిన పెన్షనుతోపాటు రూ.3 జోడించి మొత్తం రూ.7 వేలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సచివాలయ ఉద్యో గులు, స్థానిక టిడిపి నాయకులు భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు. ఇదే తరహాలో మిగిలిన సంక్షేమ పథకాలను సకాలంలో అందజేసి ప్రజలకు కూటమి ప్రభు త్వం అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని, నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు.

# ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి వైవియు దరఖాస్తులు

## ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు

కడప వైవీయూ మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శాఖాధిపతి ఆచార్య తుమ్మలకుంట శివప్రతాప్ తెలిపారు. ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీ డియట్ ఎంపీసీ, బైపిసిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిధిలోనిఏపీ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ రాయల్టీ ఇన్స్పెక్టర్, జియాలజిస్టుగా అర్హత పొందవచ్చన్నారు. ఇంకా ఏపీఎస్ ఆర్‌పీసీ, ఏపీఎస్ఎమ్‌డిసి, ఏపీ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి సంస్థలలో అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే లెక్చరర్ పోస్టులకు అర్హులన్నారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్లో లెక్చరర్గా, సెంట్రల్ గవర్నమెంట్ ఓఎన్‌జిసి, జిఎఐఎల్, సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, బిపిఎల్, ఇస్రో సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొంద వచ్చన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 10వ తేదీలోపు (ఓఎండిసి) వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర సందేహాలకు ఎం.శశికుమార్ (8985597928), బి.మురళీధర్రెడ్డి (9985442196) సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# డీఎస్సీ ఎస్జీటీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



కడప పాత కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరం (పాత కలెక్టరేట్)లోని బీసీ స్టడీ సర్కిల్లో డీఎస్సీ సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఉమ్మడి కడప జిల్లా సంచాలకులు డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు టీటీసీ అర్హత కలిగి ఉండి, టెట్ అర్హత సాధించిన వారు 10వ తేదీ లోపు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

## తహసీల్దార్ వేణుగోపాల్



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని కామసముద్రం రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 147 నందు 40 సెంట్లు గల ప్రభుత్వ భూమిని ఎటువంటి ఆధారాలు లేకుండా ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు మండల తహసిల్దార్ ఎం. వేణుగోపాల్ తెలిపారు కామసముద్రం గ్రామంలో ప్రభుత్వ భూమి పేరిట హెచ్చరిక బోర్డు పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా కూడా ప్రభుత్వ భూము లలో ఎలాంటి అనుమతులు సరైన ఆధారాలు లేకుండా దిగిన యెడల అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,కరీముల్లా, వీఆర్వో దస్తగిరి సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమలకి పాదయాత్ర చేపట్టిన టిడిపి నాయకులు



తొండూరు మేజర్ న్యూస్ సార్వత్రికి ఎన్నికలు తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా మంగళవారం తొండూరు మండలంలోని ఇనగలూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ కదిరి దస్తగిరి రెడ్డి బాబు ఆధ్వర్యంలో దాదాపు 30 మంది టిడిపి నాయకులు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలిచినందుకు తిరుమల వెంకటేశ్వర స్వామిని మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు కార్యక్రమంలో కదిరి అరుణ పలవలి సరళ కోప్పల సునీత కుడుముల భవాని పలవలి ప్రశాంత్ కుమార్ రెడ్డి గూడ కుడుముల గంగిరెడ్డి ఓబుల్ రెడ్డి పలవలి వెంకట్రామిరెడ్డి కదిరి మధుసూదన్ రెడ్డి మూరం రెడ్డి ధశవర్ధన్ రెడ్డి బాబు కోప్పల భరత్ కుమార్ రెడ్డి చెన్నూరు ఈశ్వర రెడ్డి అవుల చంద్రశేఖర్ కదిరి రామసుధాకర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు తిరుమల కి పాదయాత్ర చేపట్టారు.

# మాటకు కట్టుబడిన నాయకుడు చంద్రబాబు

## టీడీపీ నాయుకులు పందిటి డేవిడ్



కడప అర్బన్, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా 7వేల రూపాయలు జులై ఒకటో తారీఖున చెప్పిన మాట ప్రకారం పెన్షన్ ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు ఆయన నాయకత్వం వర్ధిల్లాల అని ఇటువంటి విజన్ ఉన్న నాయకుడి పరిపాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని జఛన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి డేవిడ్ (బద్రిపల్లె) కొనియాడారు. ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి 4000 రూపాయలు పెన్షన్ పెంచి ఇచ్చిన మాట ప్రకారం గడిచిన మూడు నెలలు కలిపి 7000 అవ్వ తాతలకు వికలాంగులకు ఇస్తూ ఆసరాగా నిలిచారనీ అన్నారు. ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అతిపెద్ద సంక్షేమ నిధి పథకమని కొనియాడారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పెన్షన్ పథకాన్ని ప్రజలకు అందించేందుకు ఉదయం 5 గంటల నుండి ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. పుట్ట సుధాకర్ యాదవ్ పరిపాలనతో మైదుకూరు పట్టణముతో పాటు నియోజకవర్గ మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆయన అన్నారు.

# పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీధర్ టిడిపి నాయకులు సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: మంగంపేట ఖనిజాభివృద్ధి సంస్థ సిపిఓ సుదర్శన్ రెడ్డి ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇంచార్జ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి కలసి స్కూల్ స్థితిగతులపై ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఏపీఎండిసి విద్యార్థుల తరగతి గదులను విద్యా బోధన విధానాన్ని పరిశీలించి ఏవో రేవతిని అడిగి తెలుసుకున్నారు అనంతరం వారికి కేటాయించిన పౌష్టిక ఆహారం గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి విశ్వనాధ్ రెడ్డి గౌతమ్ వెంకటరమణ రాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# టిడిపి ఇన్‌చార్జ్ రూపానంద రెడ్డిని సన్మానించిన న్యాయవాది జల్లి నారాయణ



ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి మే జూన్ జూలై నెలలతో కలిపి 3000 నుండి పెన్షన్ 4000 పెంచిన పెన్షన్ తో కలిపి 7000 అందించిన సందర్భంగా కండరాల వ్యాధులు ఉండి మంచానికి పరిమితం అయిన వారికి 5000 ఉండేది 15000కి కిడ్నీ కాలేయం బోదకాలు డయాలసిస్ వ్యాధుల వారికి 5000 నుంచి 10000 పెన్షన్ అందించిన సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జిని శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి బాస్ చైతన్య సేవాసమితి చైర్మన్ న్యాయవాది చల్లి నారాయణ సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జ్ రూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని కోణాలలో ఆలోచించి ప్రణాళిక అబద్ధంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు రైల్వే కోడూరు ప్రజానీకం స్థిరస్థాయిగా వారి మనసుల్లో గుర్తుకు ఉండేలాగా రాష్ట్రానికి తలమానికంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ సేవా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ అందజేసిన బిజెపి యువ నాయకులు గోవర్ధన్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండలం తల్లంవారి పల్లి గ్రామంలో బిజెపి యువ నాయకులకు గోవర్ధన్ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం కింద గ్రామంలోని పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ను అందజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డయేరియా పై అవగాహన సదస్సు



మైలవరం, మేజర్‌న్యూస్ : మైలవరం మండలం దొమ్మర నంద్యాల -2 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ పి. శాంతికల డయేరియా పై అవగాహన కల్పించడం జరిగింది. 0-5 సంవత్సరంలో పిల్లలు నీళ్ల విరోచనాలు కలిగిన వెంటనే సమీప మైలవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లవలసిందిగా మరియు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పెట్టే భోజనం, త్రాగునీరు, పరిశుభ్రత పాటించవలనని ఆదేశించారు. బీసీజీ - వ్యాక్సినేషన్ గురించి ప్రజలకు సదస్సులో వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి చంద్రకుమార్, సిహెచ్ఓ హెల్త్ సూపర్వైజర్, మరియు ఎంఎల్‌హెచ్‌పి, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కర్నాటి వెంకటరెడ్డి దంపతులు



కలస పాడు:మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు నారా లోకేష్ గారిని కడప జిల్లా బద్వేలు నియోజక వర్గంలోని కాశినాయన మండలానికి చెందిన కర్నాటి వెంకటరెడ్డి శ్వేతారెడ్డి దంపతులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజక వర్గం లోని పలు సమస్యలు రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు లోకేష్ మాట్లాడుతూ త్వరలో బద్వేల్ నియోజకవర్గానికి మంచి రోజులు వస్తాయని హామీ ఇచ్చి నారు. నిజమైన నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దు అతి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయి ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణా ళిక బద్ధంగా ముందుకు సాగుదాం అని వారికి హామీ ఇచ్చారని వారన్నారు

# సబ్ రిజిస్ట్రార్ వెంకటరత్నమ్మ అవినీతిపై ఎమ్మెల్యే ఆగ్రహం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిజ్ పట్టణం సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవినీతి చేయకూడదని ప్రమాణం చేయించుకున్నారు. వివరా ల్లోకెళితే... స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి చేరుకొని అక్కడ సబ్ రిజిస్ట్రార్ వెంకటరత్నమ్మపై వస్తున్న అవినీతి పై ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి లంచాలు తీసు కుంటే అంగీకరించనని హెచ్చరించారు. లంచం తీసుకునే వారిని కంట కని పెట్టేలా ఒక వ్యక్తితో నిఘా పెడతానని తెలిపారు. అవినీతిని ప్రోత్సహించి లంచాలు తీసుకుంటే సహించేది లేదన్నారు.

# టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు

## నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌రెడ్డిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబు తెలిపారు. మంగళవారం వారు స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో వారు మీడియా సమా వేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు, కోగటంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆయన బంధువర్గం ఏ పార్టీకి మద్దతుగా పనిచేశారో ఏ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారో అందరికి తెలుసన్నారు. టిడిపి గెలవడంతో ఏ ఎండకా గొడుగులా టిడిపిలో వున్నట్లు ఉనికిని కాపాడుకొనే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. టిడిపి బిసి నాయకులు నందం సుబ్బయ్య హత్య కేసులో అసలైన నిందితులకు శిక్ష పడేలా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, జనసేన నాయకులు జిలానీ పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారులతో కలిసి టిడిపి శ్రేణుల సంబరాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.ఎం ఫర్వీన్ తాజ్



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దమద్యం మండలం, సిద్దవరం పంచాయతీ గాజులు పల్లికి చెందిన తెదేపా వీరాభి మానులు రామచంద్ర, జయచంద్ర, సాంబశివ, నారాయణ, ప్రభాకర, రెడ్డి మోహన, రెడ్డికృష్ణ, సిద్దులప్ప, విజయకుమార్, వెంకటమ్మ, గౌరమ్మ, రమ ణమ్మ, పద్మావతమ్మ, వెంకటరమణ, రామయ్య, అనిత, రవీంద్ర, క్రిష్ణప్ప, రాజేష్, డి.శివయ్య డి.రామచంద్రఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దిగ్విజయంగా పంపిణీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.యం.పర్వీన్ తాజ్ హాజరుకాగా, స్థానిక నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు నానబాల ప్రసాద్ రుక్మాణందరెడ్డి, ఎంపీటీసీ,లక్ష్మీనారాయణ బిజెపి మండలాధ్యక్షుడు, శంకర్ జనసేన మండలాధ్యక్షుడు,రామ్మూర్తి,రామాంజనేయులునాయుడు, సీతాపతి రెడ్డి,బావాజాన్,విశ్వనాథ యాదవ్, సయ్యద్, గరీబున్నీషా, పెద్ద రెడ్డప్ప, ప్రభాకర్ రెడ్డి, చలపతి నాయుడు, షఫీ వుల్ల, బిజెపి గోపీనాథ్, రామాంజులు, సుబ్బ రామిరెడ్డి, శ్రీనివాసులు మస్తాను, మేకల చలపతి రాజు, శ్రీనివాసులు రెడ్డి, మలప్పనాయుడు, నూర్‌బాషా,పెద్దన్న యాదవ్, మాధవ, కిరణ్ కుమార్, గిరి ప్రసాద్ హాజరయ్యారు. ఇందులో భాగంగా స్వర్గీయ ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు స్వయంగా ప్రజల వద్దకు వచ్చి పెన్షన్ల పంపిణీ చేయడం దేశంలోనే మొదటిసారన్నారు.

# డయేరియా నిర్మూలనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి



రామాపురం మేజర్ న్యూస్: డయేరియా నిర్మూలనపైన తల్లిదం డ్రులకు అవగాహన కల్పించాలని అన్నమయ్య జిల్లా మాతా శిశు సంరక్షణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శశికళ అన్నారు మండలంలోని చిట్లూరు సెక్టార్ పకీరు పల్లె అంగ న్వాడి కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాసం సామూహిక శ్రీమంతాలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో గ్రామాలలో డయేరియా ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పిల్లల తల్లిదండ్రులకు జూలై నెల అంతా నీటిని కాచుకొని తాగాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని పిల్లలను శుభ్రంగా ఉంచుకుని పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలియజేశారు విద్యా సంవత్సరం మొదలవ డంతో అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించా లన్నారు గర్భవతులను శ్రీమంతాలు చేయించాలన్నారు అంగన్వాడి కేంద్రంలో ని ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రైమరీ స్కూల్ జాయిన్ చేయించి గ్రాడ్యుయేషన్ డే అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి సూపర్వైజర్లు సుజాత పద్మజా రాణి అంగన్వాడి వర్కర్లు గర్భవతులు పిల్లలు తల్లులు ఇతరులు పాల్గొన్నారు

# ఘనంగా దేవరెద్దు ఏలుపు



పెద్దమండ్యం,మేజర్ న్యూస్: పెద్దమండ్యం మండలములోని కలిచర్ల రెవిన్యూ గ్రామపరిధిలోని కోటాకాడపల్లి పంచాయతీ పరిధి లోని యర్రాసాని పల్లిలో రెండు రోజులు నుంచి ఓబులేసు స్వామి ఎద్దు ఏలుపు వైభవంగా జరిగింది. ఈ ఏలుపుకు నాలుగు దేవారెద్దులు వచ్చాయి ఎర్రసానిపల్లిలో నూతనంగా దేవరెద్దు భక్తులు పట్టేకార్యకరం నిర్వ హించారు.రెండు రోజులు పాటు అన్నదానం కార్యక్రమం, బాణాసంచాలు మంగళ వాయిద్యాలతో భక్తులు పట్టేకార్యక్రము నిర్వహించారు.ఈ కార్య క్రమంలో భక్తులు, సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసం శ్రమిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు

## టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ గుర్రప్ప నాయుడు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమి స్తున్న నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అని టిడిపి సీనియర్ నాయ కులు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు పేర్కొ న్నారు. మంగళవారం ప్రశాంత్ నగర్, ఇతర ప్రాంతాల్లో టిడిపి బీసీ సెల్ మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దుబ్బిగాళ్ల భాస్కర్ నాయకులతో కలిసి మిగిలిపోయిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని ఇచ్చిన హామీ మేరకు రూ.7 వేలు లబ్ధిదారు లకు అందజేసి మాటనిలబెట్టుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడి అను భవం, ముందుచూపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సకాలంలో విజయవంతంగా పూర్తి చేసినందుకు సచివాలయ సిబ్బంది,స్థానిక టిడిపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు

## తహశీల్దార్ వేణుగోపాల్ హెచ్చరిక



అట్లూరు మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని కామ సముద్రం రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 147 నందు 40 సెంట్లు గల ప్రభుత్వ భూమిని ఎటువంటి ఆధారాలు లేకుండా ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిం చిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లూరు తాసిల్దార్ వేణుగోపాల్ కామసముద్రం గ్రామంలో హెచ్చరిక బోర్డు పెట్టినట్లు తెలిపారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో అనుమతులు సరైన ఆధారాలు లేకుండా దిగిన యెడల అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, కరీముల్లా, వీఆర్వో దస్తగిరి సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి పుష్ప, పాలాభిషేకం



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మన్నూరులోని విభిన్న ప్రతిభా వంతుల సేవా సంఘం కార్యాలయంలో ముఖ్యమంత్రికి పుష్ప పాలాభిషేకం చేయడం జరిగింది. విభిన్న ప్రతిభావంతుల జీవితాలలో వెలుగు నింపాలని ఆర్థిక తోడ్పాటు అందించాలని 3000 నుండి 6000 వరకు పెన్షన్ పెంచిన సందర్భంగా బాబుకి పుష్ప పాలాభిషేకం అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ పెంచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి విభిన్న ప్రతిభావంతుల తరుపు నుండి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ చెంగమ్మ, మైనార్టీ నాయకులు ఏస్ కె.కరీం మైనార్టీ నాయకులు తుపాకుల భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంగమ్మ మాట్లాడుతూ భవిష్యత్తులో వికలాంగులను ఆదుకుంటా మని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మైనార్టీ నాయకులు కరీం మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట అధ్యక్షుడు మల్లు సుబ్బ నరసారెడ్డి, ఉపాధ్యక్షుడు ఖాదర్ బాష, సభ్యులు శ్రీనివాసులు ,వక్కల సుధాకర్, వెంకట ప్రసాద్ ,జైనుల్, షమీ పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చాలని 4న విద్యాసంస్థల బంద్



కడప, మేజర్‌న్యూస్ : బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఎన్‌టిఏ అసమర్థత కారణంగా నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని విద్యార్థి సంఘాల నేతలు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు యాదవ్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, పిఎస్ఎఫ్ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపి నాగేంద్ర, ఎన్ ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్, జి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విభజన హామీల అమలు, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికిప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఈరోజు కఅష్మా,అపస్మా రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జోగిరామి రెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డిలకు బంద్ సర్క్యులర్‌ను విద్యార్థి సంఘాల నేతలు అందజేశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ 50 లక్షల కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సాక్షిగా అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని కడపకు ఉక్కు పరిశ్రమలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు కేంద్ర ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. నిత్యం కరువు వలసలు ఆత్మ హత్యలకు నిలయంగా మారిన సీమ తలరాతలు మారాలంటే కడప ఉక్కు ఏర్పాటే శరణ్య మార్గమని, తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివఅద్ధికి కఅషి చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.

## సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి



కడప మేజర్‌న్యూస్: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈరోజు కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అరియర్స్, వీడియే, ఇన్సెంటివ్ ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా జెన్కో ట్రాన్స్‌కో చేస్తున్న డిస్కంలో 20 సంవత్సరాలుగా ఈ సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించడం వల్ల గత ప్రభుత్వం ఓటమిపాలైందని, ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వెంటనే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సంస్థలో పనిచేస్తున్న 23, వేల 500 మందిని రెగ్యులర్ చేయాలని ఆలోచన చేయాలన్నారు. గతంలోచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ కార్మికులకు వీడిఏ 10 సంవత్సరాలు ఇన్సెంటివ్ ఇప్పుడు కూడా ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కొత్త ఆపరేటర్ల సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఐటిఐ అర్హత ఉన్న వారిని స్కిల్లుడుగా ప్రమోట్ చేసి స్కిల్ వేతనాలు 28000 చెల్లించాలి స్టేషన్ నందు నియమించి రాత్రిపూట నైట్ వాచ్మెన్లు నియమించి కార్మికుల ఏర్పాటు చేయాలని, మీటర్లందరికి ఉద్యోగ భద్రత కల్పించి వీరందరినీ నియమించాలని ప్రభుత్వాన్ని యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి చేస్తున్నదని, విషయాలన్నీ చర్చించడం కోసం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం 7.7.2024 న ఆదివారం ఉదయం 10 గంటలకు కామ్రేడ్ ఎన్.పి.ఆర్ భవన్, సిఐటియు రాష్ట్ర కార్యాలయం, దుర్గాపురం నందు జరుగుతుందని తెలిపారు. కావున రాష్ట్ర కమిటీ సభ్యులందరూ తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావల్సిందిగా కోరుతున్నామన్నారు. నూతన కూటమీ ప్రభుత్వ విధానాలు మన కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కార్యాచరణపై విజయవాడలో కమిటీ చర్చించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు, హాస్టళ్లలో పరిశుభ్రతను పాటించాలి

మొదటిపేజీ తరువాయి

అధికారులు సంబందిత హాస్టళ్లలో, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మంచినీటి సదుపాయాలు, వాటర్ ట్యాంకుల పారిశుద్ధ్యంపై మూడు రోజుల పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. వైద్యాధికారులు ఆయా మండలాల్లో ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో పాఠశాలల విద్యార్థుల్లో అభగహన కల్పించాలన్నారు. ప్రధానంగా ఎంఈఓలు, ఎంఈ వో-2 లు అందరూ మండల పరిధిలోని పాఠశాలల్లో వాటర్ ట్యాంకులూ, కుళాయిలు, మధ్యాహ్న భోజన నిర్వహణ చర్యలను పరిశీలించా లన్నారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి వాటర్ ట్యాంకులని శుభ్రం చేయాలన్నారుప్రతి పాఠ శాలలో వెంటనే వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి.. క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సౌకర్యాలకు ఎలాంటి కొరత లేకుండా.. బాధ్యతతో సదుపాయాలను సమాకూర్చా లన్నారు. ముఖ్యంగా వంట మనుషులకు వంట నిర్వహణలో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి.. భోజన శాలలను శుచిగా శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. హాస్టళ్లలో విధిగా పారిశుధ్య చర్యలను చేపట్టాల న్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించా లన్నారు. అలాగే.. పిల్లల శుభ్రత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోషక విలువలున్న ఆహారం అందించేలా సంక్షేమ శాఖల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, మైనార్టీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి, బీసీ వెల్ఫేర్ అధికారి డా. వి. బ్రహ్మయ్య, డిజేబుల్, మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి కృష్ణ కిశోర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఇమ్రాన్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు ప్రత్యక్ష దైవాలు



కడప కల్చరల్ మేజర్‌న్యూస్: వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్లు ప్రత్యక్ష దైవాలని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొందూరు జనార్ధన్ రాజు అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పాత మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎం.ఎం హాస్పిటల్ లో డాక్టర్ ఎస్. మహబూబ్ పీరా ఆయన కుమారుడు డాక్టర్ అబిద్, డాక్టర్ ఎన్. శ్రావణ కుమార్‌రెడ్డిలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జనార్ధన్ రాజు మాట్లాడుతూ వైద్యంతో డాక్టర్లు తమ మానవత్వాన్ని చాటుకున్నారని చెప్పారు. వైద్యరంగంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక ఆధునిక మార్పులు వచ్చాయని చెప్పారు వైద్య వృత్తి దైవంతో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పవన్ కుమార్ పంతుల, సీనియర్ జర్నలిస్టు ఫణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి రామచంద్రయ్య

### మండల టిడిపి ప్రధాన కార్యదర్శి



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: అత్యంత రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి చిన్నంశెట్టి. రామచంద్రయ్యని మండల కేంద్రమైన ఒంటిమిట్టలో మంగళవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు అన్నాడు. ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, నారా. లోకేష్ లు ఎమ్మెల్సీ పదవికి చిన్నంశెట్టి. రామచంద్రయ్యను సిఫారసు చేయడం ఆయనకు సహకరించడం ఎంతో శుభ పరిణామన్నాడు. అంతేకాకుండా ఎమ్మెల్సీ పదవికి ఆయనకు పూర్తి అర్హతలు ఉన్నాయన్నాడు. ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉన్నదని ఒకసారి ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్నదని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేవాడని అటువంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభసూచకమన్నాడు. ఆ పదవిని ఆయన సమర్థవంతంగా నిర్వర్తిస్తాడని సమర్థవంతమైన నాయకుడును అధిష్టానం సహకరించడం సిఫారసు చేయడం పై హర్షం వ్యక్తం చేశాడు.

## పింఛన్ల పంపిణీ సరే.. మిగతా హామీల మాటేమిటి?

### - కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ప్రభుత్వం 65.31 లక్షల మందికి రూ. 4408 కోట్లు సామాజిక పింఛన్ ను లబ్ధిదారులకు ఇంటి వద్దకే పంపిణీ చేయడం హర్షణీయమని, అయితే హామీలు ఎప్పటి నుండి అమలు చేస్తారన్న విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. యువగళం కింద నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15 వేలు, అన్నదాత సుఖీభవ కింద ప్రతి ఏటా రైతుకు రూ. 20 వేలు, వయోపరిమితి కలిగిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500, ప్రతి ఇంటికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ హామీలను కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందన్నారు.

## చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఉమ్మడి జిల్లాలోని,చౌడేపల్లి మండలం కాగతి గ్రామ పంచాయతీలో వందశాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడంతో గంపల గంగరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ చల్లా బాబు,టిడిపి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి,మండల యువ నాయకులు ప్రదీప్ రాజు ఆదేశాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గంపల గంగరాజు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట ఇచ్చిన ప్రకారం పింఛన్లను సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి చేయడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారన్నారు.పుంగనూరు నియోజకవర్గం ఇంఛార్జి వర్యులు చల్లా బాబు (రామచంద్రా రెడ్డి) సూచనలతో లబ్ధిదారులందరికి పెన్షన్ అందజేసినందుకు కాగతీ గ్రామప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.రూ.7 వేలు పెన్షన్ అందుకున్న అవ్వ,తాతలు దివ్యాంగులు ఆనందంతో పులకించగా,అది చూసి టిడిపి నాయకులు పుకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గంపల గంగరాజు,గుంజ నాగరాజ రెడ్డి,కె.నాగిరెడ్డి,గంపల రామకృష్ణ (బ్యాంక్),యంబాడి పురుషోత్తం,కులగిరి మంజునాథ, ఎల్.కృష్ణప్ప, కె.నరసింహులు, పింఛనుదారులు పాల్గొన్నారు.

## వేముల ఐ.టి. ఐ లో రెండోవ విడత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేములలో గుట్ట పైన ఉన్నటువంటి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటిఐ కళాశాల) 2024-2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి రెండో విడత ప్రవేశాల కొరకు ఆన్లైన్ విధానం ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వేముల ఐ.టి. ఐ ప్రిన్సిపల్ సి.సుగుణవతి మంగళవారం ఉదయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సి.సుగుణవతి మంగళవారం ఉదయం మాట్లాడుతూ దరఖాస్తు లు ఈ నెల 24 వ తేది సాయంకాలం 4 గంటల వరకు iti.ap.gov.in అనే వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు అని అన్నారు. ఎవరికైన దరఖాస్తులు చేసుకొనే విధానం రాని యెడల వేముల ఐటీఐ లో పని దినాలలో 10 వ తరగతి మార్క్ లు లిస్ట్, ఆధార్ కార్డు,ఫోటో,క్యాస్ట్ సర్టిఫికేట్, పత్రాలతో పాటు పని చేయుచున్న మొబైల్ నంబర్, ఈ మెయిలు అడ్రస్ పొందుపరిచి సమర్పించాలని ప్రిన్సిపల్ అన్నారు.అంతే కాకుండా వేముల ఐటీఐ నందు కోఫా(కంప్యూటర్), ఫిట్టర్,ఎలక్ట్రానిక్స్,మెకానిక్,అలాగే డ్రాఫ్ట్ మెన్,సివిల్ ట్రేడులు అందుబాటులో ఉన్నాయి అనిదరఖాస్తు చేసుకున్న వారికి కడప లో కౌన్సిలింగ్ ఉంటుంది అని,కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ను వినియోగించు కోవలన్నారు,దాదాపు 6 కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కళాశాల ను నిర్మించింది అని,అన్ని వసతులు ఉన్నాయి, విశాలవంతమైన ప్రాంగణం,మంచి లాబ్స్ లు, ప్రాక్టికల్ రూమ్స్, అదునతన పరికరాలు, కంప్యూటర్స్ ఉన్నాయి అని,కావున ప్రతి ఒక్కరూ వినియోగించు కోవలని ప్రిన్సిపల్ తెలిపారు.

# అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించడం ఒక వరం

### పొలిమేరపల్లి టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మురళి



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : భారతదేశంలో తొలిసారిగా పెన్షన్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని పెన్షన్లు అందించడమే కాకుండా టిడిపి నాయకుల చేత అవ్వ తాతలకు వికలాంగులకు,వితంతువులకు, ఇంటి ముంగిట పింఛన్ అందించమని చెప్పడం ఆ పెన్షన్ ను అవ్వ తాతలకు అందించడం మాకు వరం లాంటిదని పొలిమేరపల్లి గ్రామపంచాయతీ టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి అన్నారు. పొలిమేరపల్లి గ్రామపంచాయతీలో 303 మందికి గాను 2105500 రూపాయలు రాగా జులై ఒకటవ తేదీన 242 మంది పెన్షన్ దారులకు 16,69,500 నేరుగా ఇంటికి గుమ్మం వద్దకు వెళ్లి అవ్వ తాతలకు వితంతువులకు వికలాంగులకు 7వేల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందించడం ఎంతో అనుభూతినిచ్చిందని, స్వయంగా అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వు చూడడం అదృష్టంగా భావిస్తున్నామని, సంక్షేమం అంటే ఇదేనేమోనని, అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, బిజెపి వెంకట్రామరాజు, రంగారెడ్డి, షావుకారి వెంకటరామరాజు, గిరి, జనార్దన్ రాజు, హనీఫ్, హబీబ్, రంగారెడ్డి, సురేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జెడి అవినీతి అక్రమాలపై చర్యలు ఎప్పుడు : ఎస్ఎఫ్ఐ,




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవరెడ్డి, గతంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న సమయంలో వచ్చిన అనేక అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ వేసిన విచారణ కమిటీ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదని, అవినీతి అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగురవి ప్రశ్నించారు. పోరుమామిళ్ల లోని స్థానిక ఎస్.ఎఫ్.ఐ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఆందోళన చేసిన సమయంలో జిల్లా కలెక్టర్ రాఘవరెడ్డి పై వచ్చిన ఆరోపణలపై డి.ఆర్.డి.ఏ పీడీ ఆనంద్ నాయక్ తో విచారణ కమిటీ వేయడం జరిగిందని, ఆ విచారణ కమిటీకి అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్న రాఘవ రెడ్డి గారిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆధారాలు అందించడం జరిగిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వంలో రాఘవరెడ్డి వైసిపి నాయకుల అండదండలు ఉండటంతో అధికారులు అతనిపై చర్యలు తీసుకోకపోగా ఆర్జేడీ గా ప్రమోషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వమైనా ప్రస్తుత కడప ఆర్జేడీ రాఘవరెడ్డి అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, గతంలో జిల్లా కలెక్టర్ వేసిన విచారణ కమిటీ నివేదిక బయట పెట్టాలని రవి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బాబు, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# ఎంపిటిసినీ పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పోరుమామిళ్ల పట్టణ 3వ ఎంపీటీసీ ఇషాక్ ఆంధ్రప్రదేశ్ 2024 సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం వలన మనస్తాపం చెంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు గుండె ఆపరేషన్ చేయాలని తెలిపారు. అనంతరం నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ లో గుండెకు ఆపరేషన్ చేయడం జరిగింది. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఇషాక్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇషాక్ రాజకీయ రంగ ప్రవేశం కాంగ్రెస్ పార్టీతో మొదలుపెట్టి వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్న అలాగే కాంగ్రెస్ పార్టీ అన్న ఆయనకు ఎనలేని అభిమానం అన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తనతో పాటు పార్టీలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. గతంలో ఈయన మండల కో ఆప్షన్ నెంబర్‌గా పని చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి, కలసపాడు జడ్పిటిసి గురువిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, వార్డు నెంబర్ మనీ, భాష, రుద్రవరం రాము, జిల్లావిద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు రహదారులకు సూచిక బోర్డులు ఏర్పాట్లు

## ఎస్సై, పెద్ద ఓబన్న




సిద్ధవటం, మేజర్‌న్యూస్: మాధవరం మేజర్ గ్రామ పంచాయతీ ప్రధాన రహదారి పక్కన ఉన్న రహదాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని మండల ఎస్సై పెద్ద ఓబన్న అన్నారు మాధవరం గ్రామంలో ఎవరైనా సమస్యల పైన ఫిర్యాదు చేస్తే రోడ్ నెంబర్ చెప్పే విధంగా మాధవరం గ్రామానికి చెందిన స్థానికుల సహకారం తో రహదారులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని, 108 వాహనానికి ఎవరైనా కూడా వైద్య పరీక్షలు నిమిత్తం కంప్లైంట్ చేస్తే రోడ్ నెంబర్ కచ్చితంగా చెప్పాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. రాత్రి వేళలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే సమాచారం తెలపాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది విఆర్ఓ ప్రభాకర్ రెడ్డి గౌస్ భాషా పాల్గొన్నారు.

# మంత్రి సవితమ్మను కలిసిన తెదేపా నాయకులు



మదనపల్లి,మేజర్‌న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత,జౌళి శాఖ సవితమ్మ, మాజీ మంత్రి నిమ్మల క్రిష్ణప్పని అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, సోమశేఖర్, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు మోడెం నాగరాజు, వెంకటేష్, వెంకటరమణ, సూరి తదితరులు పెనుగొండలోని మంత్రి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో చేనేత రంగంపై ఎక్కువమంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమకు చెందిన సవితమ్మకు చేనేత, జౌళి శాఖ కేటాయించడం శుభ సూచకమన్నారు.చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తారని,చేనేత రంగానికి మంత్రి పూర్వవైభవం తీసుకొస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా నీరుగుట్టువారిపల్లెలోని చేనేత రంగం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# ముఖ్యమంత్రి ఫోటోకి పాలాభిషేకం చేసిన సిబిఎన్ సేవా ట్రస్ట్ అభినేత్ర



ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: ఉండవల్లి చంద్రబాబు నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం 4000 వికలాంగులు కుష్టు వ్యాధి ఉన్నవారికి 3000 నుంచి 6000 వేలు వీల్ చైర్ కండరాలు వ్యాధులు ఉండి మంచానికి పరిమితం అయిన వారికి 5000 ఉండేది 15000 కిడ్నీ కాలేయం బోదకాలు డయాలసిస్ వ్యాధుల వారికి 5000 నుంచి 10000 పెన్షన్ను 4000 రూపాయలు వికలాంగుల పెన్షన్ 7000 రూపాయలు పెన్షన్ అందించిన సందర్భంగా చేతి పైన చంద్రబాబు టాటో వేయించుకుని చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సిబిఎన్ ట్రస్ట్ చైర్మన్ జి అభినేత్ర చంద్రబాబు పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు నేపథ్యంలో ఆర్థిక సంక్షోభంలో కూడా చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని అభినేత్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులి చిన్న, కిరణ్, అశోక్ నాయుడు, రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### నాణ్యత లేని భవనాలతో ఉన్న సాయి బాబా పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి
### ఆర్‌విఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలోని సాయిబాబా పాఠశాలలో పెచ్చులూడి పడి విద్యార్థులకు తీవ్ర గాయలవడం బాధాకరని గాయపడిన విద్యార్థులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలి రాయలసీమ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మల్లేల జగదీష్ అన్నారు. గాయపడిన విద్యార్థులను పరామర్శించి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా అయన పాఠశాలలోని పెచ్చులూడిన తరగతి గదిని పరిశీలించారు. గత వైసీపీ ప్రభు త్వాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా పాఠశాలలో బిఈడికి కూడా అనుమతులు తెచ్చుకొని నాణ్యత లేని భవనాలు నడిపి నేడు విద్యార్థుల ప్రాణం మీదకు తీసుకొచ్చారన్నారు. రోడ్డుకు కనీస దూరం కూడా లేకపోయినా కూడా విద్యా అధికారులను మేనేజ్ చేసి అనుమతులు తెచ్చుకున్నారన్నారు. వెంటనే సాయిబాబా పాఠశాల కరస్పాండెట్ రామచంద్రారెడ్డి ని అరెస్టు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ



కమలాపురం మేజర్ న్యూస్: కుమార్తె పుట్టినరోజున పలు సేవా కార్య క్రమాలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన షిరిడి సాయి రైస్‌మిల్ ఓనర్, మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు మీగడ రామ సుబ్బారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె సాయి తేజ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక బాలికలు ఉన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు దుస్తులను, ఆ పాఠశాలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామన్నారు, ఆ పాఠశాలలోని పేద విద్యార్థికి రాణి, పట్టణం లోని వికలాంగురాలైన సుజనా, దీర్ఘకాలిక వ్యాధి గస్తురాలైన కళావతికి ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని చేశారు, ప్రతి ఏడాది తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగాడసేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఆ పాఠశాల ఆధ్యాపక బృందం అన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

## తొట్టిగరిపల్లె, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జె.వినయ్ కుమార్




బద్వేలు మేజర్ న్యూస్: మంగళవారం బద్వేలు మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు తొట్టిగారి పల్లె మరియు పట్టణాని ఆరోగ్య కేంద్రమైనటువంటి సురేంద్రనగర్, కోటవీధి, ఏ.ఎన్.ఎం, ఆశలు సమావేశపరిచి ఆశా దినోత్సవం జరపడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పైన మరియు అడల్ట్ బి.సి.జి వ్యాక్సినేషన్ పైన స్టాప్ డయేరియా కార్యక్రమంపైన అప్రమత్తంగా ఉండాలని ఆశా కార్యకర్తలకు మరియు ఏ.ఎన్.ఎం లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం అయినది, అదేవిధంగా జులై మాసము లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కూడా జరుగును కావున ప్రతి ఆశా కార్యకర్త ఇంటింటికి వెళ్లి స్పర్శ లేని మచ్చలుగా ఉన్నటువంటి అనుమానిత కేసులను గుర్తించి రెఫరల్ చేయవలసినదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైనటువంటి మలేరియా డెంగు, చికెన్ గున్య మరియు 0-5 చిల్డ్రన్స్ లో ఎక్కువగా డయోరియా కేసులు ఈ సీజన్లో వచ్చేదానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి ప్రతి ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ వినయ్ కుమార్,డాక్టర్ సౌమ్య డాక్టర్ శ్రీనివాసులు,హెల్త్ ఎడ్యుకేటెడ్ బి.వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ కె.వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, శ్రీరామయ్య ఖాసీం, ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది

# టిడిపి పాలన అంటే అభివృద్ధి

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

## శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



కమలాపురం మేజర్ న్యూస్ చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం అభివృద్ధి జరుగుతుంది అరాచక పాలనకు తావు ఉండదని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, మంగళవారం కమలాపురంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ప్రజలకు అండగా నిలబడేది మాత్రమే, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు నలిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు, ప్రజలకు ఆగ్రహం కలిగితే ఎలా ఉంటుందో తమ ఓటు ద్వారా చూపించారన్నారు, అభివృద్ధికి మాత్రమే టిడిపి, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతుందని చంద్రబాబు నాయుడు పాలనంటే అభివృద్ధికి మాత్రమే చోటు ఉంటుందని ఆయన పేర్కొన్నారు, గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం అన్నారు, మన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది సంతోషంగా గడపాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు, ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు ముస్లిం మైనారిటీ టిడిపి అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా, దివాకర్ రెడ్డి, వాసుదేవరెడ్డి, దాది రామయ్య తదితరులు పాల్గొన్నారు..

# డీఎస్సీలో ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించాలి




బద్వేలు మేజర్న్యూస్: స్థానిక శ్రీ బిజవేముల వీరారెడ్డి విద్యాసంస్థలు ప్రాంగణము, నారాయణమ్మ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఆవరణంలో నేడు బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు కావేటి. రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశము నిర్వహించారు, గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేక ఎదురుచూస్తున్న ఆశావహులకు వ్యాయామ విద్య విభాగానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో పోస్టుల భర్తీ చేసి నిరుద్యోగుల ఆశలు నెరవేర్చాలని, సుదీర్ఘకాల ఆశావహుల నిరీక్షణకు తెరదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అదేవిధంగా విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల ఎంపికలలో రాతపరీక్షతో పాటుగా ఫిజికల్ ఎఫిషియన్సీ స్కిల్ టెస్ట్ లు కూడా నిర్వహించాలని అదేవిధంగా జాతీయ మరియు అంతర్ యూనివర్సిటీల స్థాయి క్రీడాకారులకు వారి మెరిటోరియస్ సర్టిఫికెట్లకు మార్కులను కేటాయించి నిజమైన క్రీడాకారులకు డీఎస్సీలో తగు ప్రాధాన్యతను కల్పించడం ద్వారా రాష్ట్ర పాఠశాలలలో ఉత్తమ క్రీడా ఫలితాలను సాధించగలిగే మెరుగైన క్రీడా నైపుణ్య ములు కలిగిన వ్యాయామ ఉపాధ్యాయులు అందుబాటులోనికి వస్తారనితెలియజేశారు. 2000, 2001 డీఎస్సీలలో వలె ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ కు 25 మార్కులు రిటన్ టెస్ట్‌కు 75 మార్కులు కేటాయించాలని, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు పారదర్శకతతో నిర్వహించే క్రమములో యోగి వేమన యూనివర్సిటీ నాగార్జున యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీలకు చెందిన ఉన్నత విద్యార్హతలు కలిగిన ఆచార్యుల సమక్షంలో ఈ టెస్టులు నిర్వహించటం జరగాలని అదేవిధంగా వయసు మీరిన, ప్రెగ్నెన్సీ మహిళలకు తగు వెసులు బాటులు కూడా కల్పించాలని ఈ సందర్భంగా వారు విద్యాశాఖ మంత్రికి విన్నవించారు.

# ఆదర్శ పాఠశాలలో విద్యుత్ సమస్య పరిష్కరించిన మాజి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



రామాపురం మేజర్స్ న్యూస్: మండలంలోని ఆదర్శ పాఠశాల ను మాజీ ఎమ్మెల్యే గడకోట ద్వారకనాథరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామలాదేవి ఆదర్శ పాఠశాల హాస్టల్ ఆవరణంలో రాత్రిపూట వెలుతురు లేక హాస్టల్ వెనక గుట్టప్రాంతం ఉండడం వల్ల రాత్రి సమయంలో విష పురుగులు ఎక్కువగా వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకు రాగా వెంటనే ద్వారకనాథరెడ్డి స్పందించి తన సొంత నిధులతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి వెలుతురు సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఆయన తోపాటు ఆదర్శ పాఠశాల సిబ్బంది టిడిపి నాయకులు చిలేకంపల్లి శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ధర్మయ్య పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మండిపల్లి కుటుంబంపై విష ప్రచారం మానుకోవాలి



లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ వైసిపి నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి కుటుంబంపై విష ప్రచారాలు మాను కోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి జయ రాం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ధక వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లిల పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండిపల్లి కుటుం బం ప్రజల పక్షపాతి కుటుంబమని ప్రజలకు ఏ చిన్న హాని జరిగినా తల్లడిల్లి పోయే కుటుంబం మండపల్లి కుటుంబం అని అలాంటి వారిపై వైసీపీ నాయకులు సామాజిక మాధ్యమా లలో విష ప్రచారం చేయడం బాధాకరమని అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్ డబ్బులు అందించడానికి వెళ్తున్న విషయం పోలీసులకు చెప్పిన పోలీసులు మేము వస్తామని చెప్పి గంటలకు కొద్దిగా ఆలస్యంగా రావడాన్ని ప్రశ్నించి నందుకు వైసిపి వారు సోషల్ మీడి యాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

# హాస్టళ్లు పరిశుభ్రత ఉండాలి

## కస్తూర్బా హాస్టల్ తనిఖీలు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సమీరా



పెండ్లీమర్రి, మేజర్న్యూస్ : మండల పరిధిలోని కస్తూర్బా హాస్టల్, జడ్పీ హెచ్ఎస్ స్కూల్‌లో పరిశుభ్రతపై తనిఖీలు నిర్వహించిన వైద్య అధికారులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సమీరా భాను లు, ఈ సందర్భంగా వారిచ్చిన వివరాల మేరకు హాస్టల్లో కిచెన్ రూమ్స్, వాటర్ ట్యాంక్స్ పరిశీలించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించరు, సీజనల్ వ్యాధులు మరియు నీళ్లు విరచనాలు గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన తెలిపారు, చేతులు పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలి అన్నారు, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# గాయాలైన విద్యార్థులను వెంటనే ఆదుకోవాలి

## మంత్రి నారా లోకేశ్

- అక్కాయపల్లిలో సాయిబాబా స్కూల్ లో ప్రమాదం
- 8వ తరగతి క్లాస్ రూమ్ లో పైకప్పు పెచ్చులు ఊడిపడిన వైనం
- ఆరుగురు విద్యార్థులకు గాయాలు
- ఈ ఘటన తనను కలచివేసిందన్న మంత్రి నారా లోకేశ్
- స్కూలు యాజమాన్యంపై చర్యలకు ఆదేశాలు

కడప ఎడ్యుకేషన్, మేజర్న్యూస్: కడప నగరం, అక్కాయపల్లిలో ఓ ప్రైవేటు పాఠశాలలో పైకప్పు పెచ్చులు ఊడిపడడంతో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. సాయిబాబా హైస్కూల్ లోని 8వ తరగతి క్లాస్ రూమ్ లో ఈ ఘటన జరిగింది. కాగా, ఈ పాఠశాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామ చంద్రా రెడ్డికి సంబంధించినదని తెలుస్తోంది.ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "కడప జిల్లా అక్కాయపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పైకప్పు కూలి ఆరుగురు విద్యార్థులు గాయపడిన ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. సంబంధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా జిల్లా అధికారులను ఆదేశించాను. నిబంధనలు పాటించకుండా స్కూలు నడుపుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను" అంటూ నారా లోకేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468